డైరీ

"కవిత"

భవిష్యత్తుని గురించి ఆలోచిస్తూ ఆ గదిలో పచార్లు చేస్తున్న రఘుని అకస్మాత్తుగా గాజు తలుపుల వెనకవున్న ఒక వస్తువు ఆకర్షించింది. అల్‌మైరా తాళం తీసి దానిని చేతిలోకి అందుకున్నాడు. అదొక డైరీ.

డాక్టరుగారు డైరీ రాసేవారా! ఎప్పుడు?

రఘు ఆశ్చర్యపోయాడు. అంతలోనే అతనికి ఆశ కలిగింది. తన మెదడుని వేధిస్తున్న ప్రశ్నకు యీడైరీ ఏమయినా సమాధానం చెబుతుందేమో?

కాని—ఇతరుల డైరీ చదవడం తప్పు కాదూ?

ఊహుఁ. ప్రస్తుత పరిస్థితులలో అంతకంటె గత్యంతరంలేదు. డైరీని తను స్వార్థంకోసం వినియోగించుకోడు.

ఇక ఆలోచన కట్టిపెట్టి డైరీ చదవసాగాడు.

* * *

19-1-67 :

నేనొక ఓడిపోయిన డాక్టర్ని. మెడిసిన్ పూర్తిచేసి పట్నంలో ప్రాక్టీసు పెట్టాను. ఎన్నాళ్ళయినా నన్ను డాక్టరుగా ప్రజలు గుర్తించలేదు. నా సేవలు వారి కవసరంలేకపోయాయి. తప్పు నాదికాదు. మిగిలిన డాక్టర్లు రకరకాల మార్గాలలో పేషంట్లని ఆకట్టుకునేవారు. నాకవిచేతనయ్యేవి కావు. అందుకే అటు డాక్టర్లూ యిటు ప్రజలూ కూడా నన్ను "ప్రాక్టీసు లేని డాక్టరు" అని హేళన చేసేవారు. క్రమక్రమంగా నా ఓర్పు నశించిపోయింది. ఇక భరించలేక—పట్నం నుంచి వెళ్ళిపోయేందుకు నిర్ణయించుకున్నాను. బోర్డు తీసేసి బయలుదేరాను. నావెంట అర్ధాంగి. బయటకు నవ్వదు కానీ ఆమెకూడా యీ ప్రాక్టీసు లేని డాక్టర్ని చూసి నవ్వుకుంటూనే వుంటుంది లోపల. పట్నం వదులుతూనే గమ్యం నిర్ణయించుకున్నాను. అటు పల్లె యిటు పెద్ద పట్నమూ కాని మధ్యరకం వూరు. అదే నాకు తగిన స్థలం అనిపించింది.

ఒక మేడమీద చిన్న వాటాలో దిగాను. బోర్డు తగిలించాను.

నా అదృష్టం బాగుంది. బోర్డు తగిలించిన మొదటి రోజునే టైఫాయిడ్ కేసు తగిలింది. పేషంట్ యింటికి వెళ్ళి ఇంజక్షనిచ్చాను.

30-1-67 :

నాపేరెవరికీ తెలియదు — మేడమీద డాక్టరుగా తప్ప. ఈ పదిరోజులలోనూ

వాతికి కసులు తగిలాయి! నన్ను నేను నమ్మలేకపోతున్నాను నాకు మహదానందంగా వుంది పేషంట్లు ఎంత యిస్తే అంత పుచ్చుకుంటున్నాను మనస్ఫూర్తిగా వాళ్ళని పలకరిస్తున్నాను సాకల్యంగా వాళ్ళని పరీక్షిస్తున్నాను వెంటనే గుణం కనిపించే మందులు వాడుతున్నాను నామీద పేషంట్లుకు నమ్మకం కలిగించుకుంటున్నాను

నా సమర్థతకు గుర్తింపు లభిస్తోంది

15-2-67

అర్థరాత్రయినా పేషంట్‌ని చూడవలసి వస్తే వెళ్తున్నాను అవసరమయితే నడిచి వెళ్ళడానికి కూడా వెనుకాడడంలేదు ఎప్పుడు ఎవరు పిలిచినా కాదనే మాట లేదు ఎక్కడికయినా వెళ్ళడమే అందుకే చాలామంది నన్ను గుర్తిస్తున్నారు

15-8-67

నేను డాక్టర్ననిపించుకుంటున్నాను ఇదే తరుణం ఇన్నాళ్ళు తీరని నాకసియిక తీర్చుకోవాలి డిస్పెన్సరీ ప్రారంభించాను త్వరలో హాస్పిటల్ పెద్దది చేయాలి ఇప్పుడు నాకు చాలా కాతాలు ఏర్పడుతున్నాయి నిలుపుకోవాలి నాహస్తవాసి మంచిదని చెప్పుకుంటున్నారట చాలు ఇక నేను గెలవగలను

20-11-67

కొన్ని సదుపాయాలతో హాస్పిటల్‌ని వృద్ధిచేశాను నాకు గర్వంగావుంది ఒక విజయం సాధించాను ఈ వీధిలో డాక్టర్లు మరో వీధికి తరలిపోయారు ఈ వీధిలో నేనొక్కణ్నే డాక్టర్ని! ఇంట గెలుస్తున్నాను ఇక రచ్చ గెలవడానికి రంగం సిద్ధంచేసుకోవాలి నేను వైద్యరాజుని నా సామ్రాజ్యాన్ని పెంచుకుంటూ పోవాలి ఈ వీధి యీవూరు అలాగ ఒక్కొక్కటీ వశపరచుకుంటూపోవాలి

1-5-68

స్వంత హాస్పిటల్ కట్టుకోగలిగాను పెద్దయిల్లే కట్టించుకున్నాను సంఘంలో పలుకుబడి హెచ్చుతోంది మిగతా డాక్టర్లు నన్ను గౌరవించడమే కాదు చూసి భయపడుతున్నారు కూడా ఇప్పుడు నా వేషంలో చాలా మార్పువచ్చింది డాబుగా తయారౌతున్నాను లేకపోతే బాగుండదు రోరింగ్ ప్రాక్టీసున్న డాక్టర్ని, ప్రాక్టీసులేని డాక్టర్లా ఎలా వుండను? ఇల్లుకట్టించడానికి చేసిన అప్పు తీరిపోగానే కారు కొనాలి ఇంత ప్రాక్టీసుండి కారు లేకపోతే ఎలా?

1-10-68

ఇంటిమీద అప్పుతీరిపోయింది తీరిపోక ఏమౌతుంది? నేను గమనించడం లేదు కానీ నాకీర్తి చాలా దూరం వెళ్తోంది నన్ను సాక్షాత్తూ ధన్వంతరే అనుకుంటున్నారు చుట్టుపక్కల వీధులకీ నేనే డాక్టర్ని నాచుట్టూ ఎటుచూసినా అరమైలు దూరంలో మరో డాక్టరుకి నీడలేదు నేను మర్రిచెట్టులా విస్తరిస్తున్నాను ఒక్కొక్క డాక్టరూ నాకు దూరంగా పిరికిపందలా పారిపోతూంటే ఒకే తమాషాగా వుంది

జాలి ? నామీద ఆనాడు ఎవరయినా చూపించారా జాలి? నన్నణగదొక్కడానికీ ప్రయత్నించారు ఇప్పుడు నేనెవరి మీద మాత్రం ఎందుకు జాలిపడాలి? డార్విన్ సిద్ధాంతం సర్ వైవలాఫ్ ద ఫిట్టెస్ట్

జ్యో:



తిరుగులేని నిజం. జీవితానికే కాదు. ప్రొఫెషన్‌కి కూడా. నీతి సూత్రాలు పట్టుకు వేలాడితే జీవితంలో మనిషి ఎలా రాణించ లేడో, అలాగే ప్రొఫెషనల్ ఎథిక్స్ పట్టు క్కూర్చుంటే డాక్టరు వృత్తిలోనూ రాణించలేడు.

1-3-69 :

ఎంత తేడా! అప్పుడు నేను పేషంట్ల కోసం పరుగెత్తిన రోజులు కలలాగ అసత్యంలా అనిపిస్తున్నాయి. ఇప్పుడు నాకోసం ఎందరు పరిగెత్తుకువస్తున్నారు! నాదగ్గర ట్రీట్‌మెంట్ తీసుకోవడం—ఫలాగా డాక్టర్ తాలూకు పేషంట్‌నని చెప్పుకోడం—ప్రజలకి గర్వమట!

ఆపరేషన్ థియేటరు కట్టించడం మంచి పని చేశాను. దానివల్లనే కారు కొన్నాను. ఇంట్లో రెండుగదులు ఎయిర్ కూల్డ్ చేయించాను. అర్థాంగి మెడలో పాతికతులాల బంగారం నిలపగలిగాను వీటన్నిటి మాటకేం? మిగిలిన డాక్టర్ల కాతాలు కూడా నాకు చేరుకున్నాయి. ఇదీ నాకు కావలసింది. ఇదే. డబ్బు కేముంది? ఎక్కువ సంపాదించినా టాక్స్ కట్టడమే కదా?

1-5-70 :

నేను ఎదిగిపోతున్నాను. కోరుకున్నంత గానూ ఎదుగుతున్నాను. ఇక నా కల నిజ మయ్యే రోజు అట్టేదూరంలో లేదు. నా కసి తీరుతుంది. ఇటు మైలూ అటు మైలూ ఎటుచూసినా డాక్టరు లేడు, నేను తప్ప.

సెభాష్..గమ్యానికి దగ్గరౌతున్నాను.

ఈ వూళ్ళోనే ఏ డాక్టరూ ఉండకుండా....అదీ..అప్పుడూ....ఆ శుభదినం రావాలి.వస్తుంది. అతిత్వరలోనే వస్తుంది.

1-5-71 :

ఇంక యిద్దరే డాక్టర్లున్నారు నూటికి

-ొంభై మంది పేషంట్లకి నేనే డాక్టర్ని. ఎక్స్‌రే....బ్లడ్ టెస్టులు..అన్నీ అమిరిన నా హాస్పిటలుకీ నర్సింగ్ హోమ్‌కీ కాకుండా ఏ సదుపాయాలూ యివ్వలేని ఆ డాక్టర్ల దగ్గర కెవరు వెళ్తారు? తాలూకా అంతటి లోనూ నాపేరు మార్మోగిపోతూంది. డాక్టరంటే నేనే!...అదట ప్రజల అభిప్రాయం! ఎవరో అన్నారు - నేను ఎలక్షన్‌లో నిలబడినా బోలెడంత మెజారిటీతో ఎన్నికైపోతానట.

కాని-నాక్కావలసింది ఎలక్షన్లు కావు. డబ్బు కాదు... ప్రాక్టీస్.. నా కసి తీరాలి. పూర్తిగా తీరాలి.

తీరుతుంది. నా హాస్పిటల్ ఆవరణ చూస్తూంటే చాలు. కిటకిట లాడుతుంది పేషంట్లతో. బళ్ళల్లో..రిక్షాలో..కార్లలో.. పేషంట్లు, పేషంట్లు....పేషంట్లు. చుట్టుపక్కల గ్రామాలనుంచి కూడా అందరూ యిక్కడకే. చూస్తూంటే ఎంత సంతోషంగా ఉంది! ఇంకెంత? ఆ యిద్దరు డాక్టర్లలోనూ ఒకడు వెళ్ళిపోయే సన్నాహాలలోనే ఉన్నాడట. హుఁ. వెళ్ళకేం చేస్తాడు?

1-8-72 :

ఇంకొక్క డాక్టరు. అతనూ వెళ్ళిపోతే నా కోరిక పూర్తిగా నెరవేరుతుంది. ఇదేమిటి? ఇవాళ తనకి అలసట వస్తూంది? బ్లడ్‌ప్రెషర్ ఎక్కువౌతున్నట్లు .. ఛీ ... తనకి జబ్బేమిటి? పేషంట్లని చూడడం లోనే తనకి పద్దెనిమిది గంటలు పైగా గడుస్తున్నాయి. నేను పిలిస్తే బోలెడంత మంది డాక్టర్లు వచ్చి అసిస్టెంట్లుగా చేరుతారు. కాని-వొద్దు. ఒక్కడినే. అసహాయ శూరుడినై-విజయం సాధించాలి. అయినా ఆ డాక్టరు మరీ మొండివాడిలా ఉన్నాడేం? ప్రాక్టీసు బొత్తిగా లేకుండా ఎలా బతుకుతున్నాడు? పూర్వులు సంపాదించిన ఆస్తిని కరగబెట్టు కుంటున్నాడు కాబోలు. పూర్ ఫెలో.

వాడికి నా తడాఖా పూర్తిగా తెలిసినట్లు లేదు.

పోనీకదా అని వదిలేస్తున్నాను. చూద్దాం ..యింకా ఎన్నాళ్ళు పట్టుకు సాగుతాడో. కొంచం విశ్రాంతి కావాలని పిస్తూంది. అలసట అనిపిస్తోంది. వీల్లేదు. ఆ చిట్టచివరి డాక్టరు కూడా వెళ్ళిపోయే వరకూ-నేనూ నిద్రపోలేను. గమ్యానికి అతిదగ్గరగా వచ్చేశాను. ఇంకెంత? కొన్ని రోజులు. మహాఐతే కొన్నినెలలు. అంతే. విజయానికి తిరుగులేదు. గెలుపు నాదే.

1-2-73 :

వండర్‌ఫుల్ ! .. ఎక్సలెంట్. నేను గెలిచేశాను. ఆ ఒక్క డాక్టరూ కూడా వెళ్ళిపోయాడు. ఈ వూళ్ళో నేనే వైద్యరాజుని. నాకు తిరుగులేదు. ఎదురులేదు. ఏకచ్ఛత్రాధిపత్యం. మెడలో స్టెతస్కోప్ వేసుకునేవాడు యీ తాలూకాలో నేను తప్ప మరొకడు లేడు. నా కసి తీరింది. నా పగ చల్లారింది. నా కోరిక నెరవేరింది.

అరె! నావేళ్లు....మొండికేస్తున్నాయేం? పెన్...అయ్యో...నాకేమిటౌతూంది? శరీరం....

* * *

డాక్టరుగారి గదిలో శబ్దం విని పరుగెత్తాడు రఘు. డాక్టరు-కింద పడిపోయి ఉన్నాడు. ఆయనకి స్పృహ లేదు.



"డాక్టర్ని పిలవండి. డాక్టరుగారు పడిపోయారు-" అరిచాడు. నలుగురూ పోగయ్యారు. కాని—ఎక్కడున్నాడు డాక్టర్?

ఈ పరిసర ప్రాంతాలలో మరేడాక్టరూ లేడు. ఇప్పుడెలా?

పట్నంలోని డాక్టరుకి ట్రంక్ కాల్ చేశాడు. ఎనభై మైళ్ళ దూరంనుంచి ఆయన రావాలి. అక్కయ్య ఏడుస్తోంది-డాక్టరు భార్య ఐవుండి కూడా. "విసుగూ విరామమూ లేకుండా, అర్ధరాత్రి వరకూ ఒకే యిదిగా కష్టపడేవారు. ఆరోగ్యం జాగ్రత్త అని ఎన్నిసార్లు చెప్పినా వినేవారు కారు. ఆయనకి హాస్పిటలూ పేషంట్లూ తప్ప యిల్లూ యిల్లాలూ పిల్లలూ వీళ్ళమీద ధ్యాసే ఉండేదికాదు. నేనెంత మొత్తుకున్నా వింటేనా?....

డాక్టరుగారు తనకి బావగారే అయినా-తనూ అందరిలాగే డాక్టరుగారూ అని పిలిచేవాడు. అలా పిలిస్తేనే ఆయనకు తృప్తిగా ఉండేది.

అహోరాత్రులూ వైద్యవృత్తి కంకి మయిపోయిన ఆయన తనకి పిచ్చివాడి తోచేవాడు. ఆయన తాపత్రయాన్ని చూ జాలి పడేవాడు.

. డాక్టరుగారు చనిపోయారు-వైద్యుడ సకాలంలో రాలేక.

* * *

ఆ కుటుంబం ...అక్కయ్య కుటు బానికి-తను అండగా నిలిచేడు రఘు డాక్టరుగారు విల్లంటూ ఏమీ వ్రాయలేదు ఆయనకేం కోరికలున్నాయో అర్ధాంగి కూడా తెలియదు. ఆయన చనిపోయారు ఈ హాస్పిటలూ ...మెడికల్ ఎక్విప్ మెంటూ ఏం చేయాలి? పిల్లలు పెద్దయ్యే వరకూ ఆగడం అసాధ్యం. డైరీలో తన ప్రశ్నకు సమాధానాలు దొరకలేదు కానీ బావగారి జీవితం కనులకు కట్టింది. నిట్టూర్పు వదులుతూ అనుకున్నాడు రఘు. "బావా! మరొక డాక్టర్నయినా నువ్వు మిగలనిచ్చి ఉంటే, నువ్వు మాకు మిగిలే వాడివేమో?"

★